క్లుప్తంగా

అర్హులందరికీ నూతన పింఛన్లు



టంగుటూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు

టంగుటూరు: అర్హులందరికీ పింఛన్లు అందించామని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి ఆశోక్‌బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 250 నూతన పింఛన్లను శనివారం వరికూటి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరికూటి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పరమావధిగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు రాజ్యమేలాయన్నారు. ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, అనంతవరం సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, ఎంపీటీసీలు బొడ్డు వాసంతి, కొమ్ము ప్రభుదాసు, శారీమందిర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా టీకాలు వేయాలి

సింగరాయకొండ: శానంపూడి గ్రామంలోని పల్లిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని శనివారం సీహెచ్‌ఓ టీవీకే సాంబశివరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

వెలిగండ్ల: మండల పరిధి మొగళ్లూరు గ్రామానికి చెందిన గంగవరపు చంద్రభూషణం అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఎంపీడీఓ టి .సుకుమార్ శనివారం సాయంత్రం గంగవరపు చంద్రభూషణం మృతదేహాన్ని సందర్శించి వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చులకు రూ. 10వేలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆవుల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువతకు 'ఉన్నతి'లో శిక్షణ

వెలిగండ్ల: జాతీయ ఉపాధి హామీ పథకం, వైఎస్సార్ క్రాంతి పథం సంయుక్తంగా చేపడుతున్న ఉన్నతిలో యువతకు శిక్షణ ఇస్తున్నట్లు ఏరియా కో ఆర్డినేటర్ కె.కళ్యాణ్, జేసీఓ నర్మద తెలిపారు. 10వ తరగతి పాసై ఉండి 18–30 ఏళ్ల మధ్య వయస్కులై ఉండి, ఉపాధి హామీ పథకంలో 2019–20 సంవత్సరంలో 100 రోజులు పని పూర్తి చేసిన వారు అర్హులన్నారు. రిటైల్ ట్రైనీ అసోసియేటెడ్ మార్కెటింగ్ స్కిల్స్ రిటైల్ సూపర్‌వైజర్, ఎలక్ట్రికల్ అసెంబ్లింగ్ ఆపరేటర్, పీసీబి ఆపరేటర్, ఇన్వెంటరీ క్లర్క్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. 90 రోజులు కోర్సుల కాలపరిమితి, శిక్షణతో పాటు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.272 చొప్పున వారి బ్యాంక్ ఖాతాలకు టీబీటీ ద్వారా చెల్లిస్తారు. పూర్తి వివరాలకు 9553184107 నంబర్‌ను సంప్రదించాలనికోరారు.

ఎరువుల నిల్వలు, ఈక్రాప్ బుకింగ్ తనిఖీ



ఎరువుల నిల్వలు తనిఖీ చేస్తున్న ఏడీఏ, ఏఓ

పామూరు: మండలంలోని ఇనిమెర్ల, పడమటి కట్టకిందపల్లె, దాదిరెడ్డిపల్లె, బొట్లగూడూరు రెవెన్యూ గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలకు వీఏఏలు నమోదు చేసిన ఈక్రాప్‌పై శనివారం కనిగిరి ఏడీఏ వెంకటరమణ ఏఓ కంచం రాధతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు. అదే విధంగా ఇనిమెర్ల ఆర్బీకేలో ఎరువుల నిల్వలను పరిశీలించారు.

భర్తపై భార్య దాడి

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలం కట్టావారిపాలేనికి చెందిన తన్నీరు మల్లిఖార్జున గత కొద్దిరోజులుగా భార్య రాధను కాపురానికి పంపాలని కోరుతూ ఆమె అన్న, వదిన రంగయ్య, కుమారిలకు ఫోన్ చేసి బూతులు తిడుతున్నాడు. దీంతో ఆగ్రహించిన ఆ ముగ్గురు శుక్రవారం కర్రతో మల్లిఖార్జునను గాయపరచగా ఒంగోలు రిమ్స్‌లో చేరి ఫిర్యాదు చేశాడు.

పాఠశాలల తనిఖీ

సీఎస్‌పురం (పామూరు): సీఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఒంగోలు విజిలెన్స్ అధికారులు శామ్యూల్‌పాల్, బాబూరావు, చంద్రశేఖర్‌లు తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా గుడ్లు, మధ్యాహ్న భోజన తయారీ వస్తువులకు చెందిన సరకుల నిల్వలను పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. వారి వెంట రెండవ ఎంఈఓ రాజాల కొండారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రసం పీల్చే పురుగు నివారణ

టంగుటూరు: మండలంలోని ఎం.నిడమానూరు గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయాధికారులు అన్ని రకాల పంటల్లో వచ్చే తెగుళ్లు, రసం పీల్చే పురుగు నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతు బెజవాడ శశికాంత్ పొలంలో భాగంగా పంటల్లో వచ్చే రసం పీల్చే పురుగు నివారణకు నీమాస్త్రం కషాయం తయారు చేశారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి వెంకట్రావు, ఐసీఆర్పీలు శృతి, రైతులు పాల్గొన్నారు.

మహానేతా నిను మరువలేం..

- వాడవాడలా వైఎస్సార్‌కు ఘన నివాళి
- పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ



కనిగిరిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, పార్టీ శ్రేణులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి తదితరులు



వెలిగండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి



అయ్యలూరివారిపల్లెలో నివాళులర్పిస్తున్న నేతలు



పేదలకు అన్నదానం చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

కనిగిరి రూరల్: ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సజీవంగా ఉన్నారని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో వైఎస్సార్ సజీవంగా ఉన్నారని కొనియాడారు. వైఎస్సార్ పాలనలో సకాలంలో వర్షాలు కురిసాయని, రైతులు ఆనందంగా జీవించారని తెలిపారు. ముస్లింలకు వైఎస్ రాజశేఖరరెడ్డి నాల్గు శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల ఎందరో ముస్లింలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్ ఆశయ సాధనకనుగుణంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని కనిగిరిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ భవన్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్థానిక చెక్ పోస్టు వద్ద, గార్లపేట రోడ్డులోని, చింతల పాలెంలోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, స్థానిక నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశంలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన దివగంత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిరస్మరణీయుడని కొనియాడారు. అనంతరం చింతలపాలెంలో పార్టీ శ్రేణులు పాపసాని కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, కొలగాని సుబ్బయ్య, ఎంఎస్. శ్రీనివాసులరెడ్డి, ఎం శ్రీనివాసులరెడ్డి, నల్లబాల రత్తమ్మల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో చైర్మన్ గఫార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, సీహెచ్ సాల్మన్, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్‌లు ఆర్ మాణిక్యరావు, జి.ధనుంజయ్, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, శ్రీరాం సతీష్, పార్టీ మహిళా అధ్యక్షురాలు టి.సుజాత, మాజీ ఎంపీటీసీలు ఎస్‌కే జిలానీ, ఫయాజ్, ఎస్‌కే ఖాజా, సయ్యద్ నాయబ్ రసూల్, జానీ, బొట్టు శ్రీను, జీవరత్నం, పేతూరు, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎస్‌కే లతీఫ్, సర్పంచ్‌లు పోతు రమణారెడ్డి, దామిరెడ్డి నాగేంద్రారెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, దేవరాజ్, నక్కా రామకృష్ణా, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానా ఖాలక్,తిరుపతయ్య, పులి శ్రీనివాసులరెడ్డి, పి అరుణోధర్, అబ్రహం లింకన్, ఖాజా, రాజేష్ ఇతర నేతలు పాల్గొన్నారు.

➤ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి నిక చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలతో జనరంజక పాలన అందించిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీసీఎంస్ డైరక్టర్ సూరసాని మోహన్‌రెడ్డి, ఏఎంసీ డైరక్టర్లు దద్దాల రాములు, బాదం సత్యం, సర్పంచ్‌లు, ఓబులేసు, బాబు, పార్టీ జిల్లా కోశాధికారి మండాది కృష్ణారెడ్డి, ముత్యాల ప్రతాప్, ఖాశిం, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, సిద్దారెడ్డి, ఏఎంసీ డైరక్టర్ దద్దాల రాములు, ఇతర నేతలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేములపాడు, మొరవారంపల్లి, మహమ్మదాపురం, గొల్లపల్లి, వెంకట్రాయునిపల్లి, లింగంగుంట్ల గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకాలు చేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గాయం బాలరామిరెడ్డి, వైసీపీ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన, ఆయన సంక్షేమ పథకాలు టికీ ప్రజల గుండెల్లో ఉన్నాయన్నారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ ప్రజలకు నవరత్నాలతో మంచి పాలన అందిస్తున్నారన్నారు. లోయూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్, నాగబ్రహ్మాచారి, బైనబోయిన కాటంరాజు, మండల సచివాలయ కన్వీనర్ల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, ప్రచార కమిటీ అధ్యక్షుడు డి.పిచ్చిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఎలిక తిరుపతయ్య, మహమ్మదాపురం సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

పామూరు: జనం మది నిండా మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉన్నారని, ఆయన స్ఫూర్తితోనే సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. పామూరుతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సాఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషా, ఖాదర్‌బాషా, కందుల శ్రీనివాసరెడ్డి, కె.రవికుమార్ రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పోలినేని శ్రీను, బ్రహ్మానందరెడ్డి, ఆకుపాటి వెంకటేష్, జి.వెంకటేశ్వరరెడ్డి, చల్లా శివయ్య, ఎస్.నాయబ్, జె.గోవిందయ్య, మిరియం రామారావు, గోళ్ల వెంకటేశ్వర్లు, జి.కొండారెడ్డి, షేక్.నాయబ్‌రసూల్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని జెడ్పీటీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. వెలిగండ్ల, మొగళ్లూరు, రామలింగాపురం, పి నాగులవరం, పి.రాళ్లపల్లి, వెదుళ్లచెరువు, జాళ్లపాలెం, నాగిరెడ్డిపల్లి, మరపగుంట్ల, గుడిపాటిపల్లి, అగ్రహారం, గన్నవరం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. వెలిగండ్లలో రోగులకు పండ్లు , రొట్టెలు పంపిణీ చేశారు. వెదుళ్ల చెరువులో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక కార్పొరేషన్ చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచులు టి.సురేష్‌బాబు, గజ్జల నాగేశ్వరరెడ్డి, కటికల రిబ్కా, శ్యామల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు డి.జనార్దన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు హమీద్, పీఏసీఎస్ చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంజి రవీంద్ర, మారం వెంకటేశ్వరరెడ్డి, గోనా జేమ్సు, యెలికె రమణయ్య, కె.వెంకట్రామయ్య, మేడం ఆదిరెడ్డి, యెలికె నారాయణ పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోవిలంపాడులో పార్టీ మైనారిటీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు షేక్.బజాజ్‌బుజ్జి, పార్టీ సీనియర్ నాయకుడు గోను చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అయ్యలూరివారిపల్లెలో సర్పంచ్, యూత్ నాయకులు ముత్యాల భారతీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.అంకయ్య, అబ్దుల్, సుబా, రాజారత్నం, ప్రభాకర్, ఖాదర్‌బాషా, గోను రాజశేఖర్‌రెడ్డి, నాగయ్య, ఖాజావలి, కులాయ్‌పీరా పాల్గొన్నారు.

పీసీపల్లి: పేదల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేదలను ఆదుకోవడంలో వైఎస్సార్ ఒకడడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండడుగులు ముందుకేసి ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్తాల జనన్న, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి, ఓకేరెడ్డి, సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, ఎంపీటీసీ మైలా మాలకొండయ్య, భూమిరెడ్డి కొండారెడ్డి, ఉండేల వెంగళరెడ్డి, సూరా మాల్యాద్రి, ఆలూరి కొండారెడ్డి, పెద్దిరెడ్డి పెద్దన్న, బాల నరసింహం, కోడూరి కొండయ్య, చింతగుంపల్లి సచివాలయ సోషల్ మీడియా కన్వీనర్ ఉండేల వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని పెదఇర్లపాడు, నేరేడుపల్లి, చింతగుంపల్లిలో కూడా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏరువ నరసింహం, ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, వెంకట్రావ్, కోటిరెడ్డి, నాగిరెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మోహన్, నాగేశ్వరరావు, కొండారెడ్డి పాల్గొన్నారు.

పామూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు సానా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఒమేగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్యశిబిరంలో ఒంగోలు అస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని రోగులకు పలు వ్యాధులకు పరీక్షలుచేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కేతు మాల్యాద్రిరెడ్డి, ఎం అనంతరెడ్డి, ఎ.సత్యంరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి



పామూరులో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, హుసేన్‌రెడ్డి, ఇతర నేతలు



వెలిగండ్లలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



పీసీపల్లిలో వైఎస్సార్ కు నివాళులర్పిస్తున్న నేతలు, కార్యకర్తలు

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్

- ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు



పొన్నలూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిపూడిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి



టంగుటూరులో నివాళులర్పిస్తున్న కొండపి వరికూటి అశోక్‌బాబు



సింగరాయికొండ: కందుకూరు రోడ్డు సెంటర్‌లో అన్నదాన కార్యక్రమంలో వరికూటి

సింగరాయకొండ: ప్రజా ప్రయోజన పథకాల రూపకల్పనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కొనియాడారు. కందుకూరు రోడ్డు సెంటర్‌లో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వరికూటి మాట్లాడుతూ తండ్రి అడుగుజాడల్లో తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికీ అందిస్తున్నాడని కొనియాడారు. మూలగుంటపాడు లోని ఐటీఐ కాలేజీ వద్ద అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, పామర్తి మాధవరావు, యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్, షేక్ అబిద్ అలీ, షేక్ సలీం బాషా, పాకనాటి సుబ్బారెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, వాయిల పున్నయ్య, గోళ్లమూడి సుందరరామిరెడ్డి, ముళ్లపూడి సత్యన్నారాయణ, తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

టంగుటూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో, టంగుటూరు బొమ్మల సెంటర్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయవరం సర్పంచ్ మల్లవరపు పేరమ్మ పంచాయతీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల్పరించి, మిఠాయిలు పంచి పెట్టారు. చింతపల్లి హరిబాబు, నల్లూరి సురేంద్ర, సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పొన్నలూరు: వైఎస్సార్ నివాళులర్పించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, పిల్లి లక్ష్మినారాయణ రెడ్డి, అనుమోలు శివయ్య, కంచర్ల రవణయ్య, పల్లపోలు బాలకోటిరెడ్డి, ముప్పా కోటేశ్వరరావు, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, బూచిరాజు మాల్యాద్రి, మన్నెం రవణయ్య, మర్తాల వెంకటేశ్వరరెడ్డి, మెండా శ్రీరాములు, గొడపేరు విజయ్, ముళ్ళమూరి కాంతారావు, చేవూరి పద్మనాభరెడ్డి, కాటూరి రంగయ్య, గుత్తి భాస్కర్, చొప్పర మహేంద్ర, బడుగు సత్యకుమార్, నవులూరి ప్రసాద్, చుండూరి ప్రసాద్, తన్నీరు మాల్యాద్రి, చుండి ఏసుబాబు, చుండి నవీన్ పాల్గొన్నారు.

జరుగుమల్లి: కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. దుంపా అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. తాటికొండ రామచంద్రరావు, బత్తిన మనోహర్, ఘడియపూడి హరిబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నల్లూరి సురేంద్ర పాల్గొన్నారు.

మద్దిపూడి: ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గంగపాలెంలో మారెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోకూరి కోటేశ్వరరావు, ఆరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి, ఆరికట్ల హరినారాయణ పాల్గొన్నారు. కె.ఉప్పలపాడులో ఢాకా పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గృహ సారథుల బీమా రిజిస్ట్రేషన్‌లో మున్సిపల్ చైర్మన్ గఫార్, కౌన్సిలర్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న పార్టీ గృహ సారథుల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 12వ వార్డు సచివాలయ పరిధిలోని గృహ సారథులకు జీవిత బీమా రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడంలో గృహ సారథులు కీలక పాత్ర పోషించాలన్నారు. స్థానిక కౌన్సిలర్ పసుపులేటి దీప, కన్వీనర్లు, అరుణోధర్, చిన్నిగారి కొండలు, సాయి మనోజ్, గౌస్‌బీ, శ్రీను, ఎస్‌కే ఖాజా, సురేష్ బాబు గృహ సారథులు పాల్గొన్నారు. అర్హులందరికీ వైఎస్సార్ పెన్షన్ కానుక అందచేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో పరిధిలోని కాశీపురంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్ నగదును పంపిణీ చేశారు. కన్వీనర్ దారుకుమల్లి హైమావతి, స్థానిక నాయకులు మాలకొండారెడ్డి, ఆదిరెడ్డి, శ్రీను, కొటిరెడ్డి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీవి బూటకపు చేరికలు



వైఎస్సా ర్‌సీపీ కండువావేసి పార్టీలో చేర్చుకుంటున్న జెడ్పీటీసీ సుబ్బయ్య, హుసేన్‌రెడ్డి

పామూరు: మండలంలోని బోడవాడ గ్రామ పంచాయతీలో వైఎస్సార్ సీపీకి చెందిన వారు టీడీపీలో చేరినట్టుగా టీడీపీ నాయకులు చేసుకున్న ప్రచారం ఒట్టి బూటకపు ప్రచారమని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోడవాడలో టీడీపీలో చేరినట్లుగా ప్రచారం జరిగిన 13 మంది శనివారం స్థానిక వైఎస్సాఆర్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డిల చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ కండువావేయించుకున్నారు. ఈసందర్భంగా హుసేన్‌రెడ్డి, సుబ్బయ్యలు మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఇలా అసత్యపు ప్రచారాలు చేసుకుంటూ తమ పార్టీ బలం పెరిగిందని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవాచేశారు. పార్టీ కండువా కప్పుకున్నవారిలో చెరువుపల్లి మాలకొండయ్య, గవ్వలపల్లి నల్లయ్య, కొండయ్య, మహేంద్ర, జనిగర్ల కొండయ్య, దాసరి నారాయణ, ఎక్కలూరి శివారెడ్డి, వెంకటేష్, సాతులూరి బ్రహ్మయ్య, నాగి సీతారామారావు, స్వర్ణ చిట్టిబాబు, వల్లూరి ఏసు, ఎక్కలూరి రమణారెడ్డిలు ఉన్నారు. తాము టీడీపీలో చేరలేదని మాట్లాడదామని పిలిచి కండువాలు వేశారన్నారు. తాము ఎప్పుడూ వైఎస్సార్‌సీపీలోనే ఉన్నామని, ఉంటామన్నారు. కార్యక్రమంలో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందు కొండారెడ్డి, పలువురు పాల్గొన్నారు.